# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

ఆదివారం 26 జనవరి 2025 : పేజీలు 8


## హంద్రీ-నీవా కాలువ సామార్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలి

**- చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ మొరవ పనులు ప్రారంభించాలి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య**




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** హంద్రీ-నీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచి,వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు తక్షణమే ప్రారంభించాలని,హంద్రీ-నీవాకు సమాంతర కాలువ ప్రారంభించాలని సిపిఐ ఆధ్వర్యంలో శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ జిల్లాల్లో పంటపొలాలకు నికరసాగు జలాలు తీసుకరావాలని,రాయలసీమ జిల్లాల్లో మిగతా 2లో

## జన నివాసాల మధ్య టపాసుల విక్రయ సూచిక బోర్డు

**-అతనంటే హడల్ మామూలు మత్తులో అధికారులు**





**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం దీపావళి ముందు రోజులు ప్రభుత్వం తాత్కాలిక టపాసుల దుకాణాలు మంజూరు చేస్తుంది దీపావళి సంబంధిత రోజుల్లోనే వారందరూ టపాసుల విక్రయాన్ని ప్రారంభిస్తారు అంతవరకు బాగానే ఉన్నప్పటికీ తాత్కాలిక టపాసుల దుకాణ దారులు తమకు సంబంధించిన మిగిలిపోయిన టపాసులు ఎక్కడ ఉంచారు అన్నది ప్రశ్నార్థకంగా మారుతున్నది ప్రభుత్వ అధికారులు పర్మిషన్ వరకే బాధ్యత ఉంటుందా పూర్తిగా ఆ జమాయిషి చేయవలసిన అవసరం లేదా ఏదైనా జననివాసాల మధ్య టపాసులు భద్రపరిచినట్లయితే ప్రమాదం జరిగితే ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు ఆ లాంటి పరిస్థితులలో టపాసుల తాత్కాలిక దుకాణ దారులు తమకు సంబంధించిన టపాసులు తిరిగి తను తెచ్చిన చోట వెనకకు ఇవ్వవలసి ఉంటుంది లేకపోతే శాశ్వత దుకాణదారుడు కి విక్రయించవలసిన అవసరం ఉంటుంది తాత్కాలిక దుకాణదారులు తమకు సంబంధించిన టపాసులను ఎక్కడ దాచారు అన్నది అధికారులకు తెలియాల్సి ఉంది మరో ముఖ్యమైన విషయం శాశ్వత దుకాణదారుడు టపాసుల అమ్మకం చిట్వేల్ మెయిన్ బజార్లో జననివాసాల మధ్య ఇక్కడ టపాసులు అమ్మబడును అని బహిరంగంగా బోర్డు ఏర్పాటు చేసి ఉంచి నప్పటికీఆ బోర్డు తీసివేసే ధైర్యం అధికారులకు లేదు డిపార్ట్మెంటులో అధికారులు ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకుంటున్నారే కానీ సూచిక బోర్డును తొలగించే సాహసం చేయడం లేదు కచ్చితంగా అధికారులు అతను ఇచ్చే మాములు మత్తులో ఉండటమే ఇందుకు కారణమని ప్రజలు చర్చించుకుంటున్నారు తక్షణమే జననివాసుల మధ్య ఏర్పాటు చేసిన ఆ బోర్డుతొలగించి టపాసుల విక్రయం శాశ్విత దుకాణం దగ్గరే జరిపించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# ఓటు హక్కు ప్రతిఒక్కరి బాధ్యత

**-18 సం. లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.**

**-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప, మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటు హక్కు ఓ వజ్రాయుధమని, తన ఓటు హక్కుతో దేశాన్ని శాసించగల శక్తి ఓటర్లందరికీ ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సభాభవన్ లో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...దేశంలో పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ప్రజాస్వామ్య విలువలను చాటుకుంటూ ప్రపంచ దేశాలకు మన దేశం గీటు రాయిగా నిలిచిందన్నారు.అనేక మంది వారి స్వాతంత్ర సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకొని వచ్చారని అన్నారు.ఈ స్వతంత్ర దేశంలో పౌరులందరికీ కుల, మత, భాష,లింగ,




అక్షరాస్యులు, నిరక్షరాశులు, థర్డ్ జెండర్ అనే తారతమ్యాలు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును రాజ్యాంగం ప్రసాదించిందన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విలువైన ఓటును నమోదు చేసుకోవాలని ఎప్పుడు ఎన్నికలు మిగతా 2లో

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో పవిత్రమైంది

**- మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో పవిత్రమైందని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు.శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని బీటీ కళాశాల విద్యార్థులచే సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి,అనంతరం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కును నమోదు చేసుకోవ చ్చునన్నారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పొందాలని,ఓటు హక్కు నమోదుకు ప్రత్యేక ఆర్టికల్ రూపొందించిందన్నారు. మిగతా 2లో




## ఉపాధి భళా! గ్రామాలకు ప్రగతి కళ!

**-అన్నమయ్య జిల్లాలో రూ.129 కోట్లతో గోకులాలు, ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం**

**-గ్రామాలలో సుస్థిర ఆస్తుల కల్పనకు విస్తృతంగా పనుల మంజూరు**

**-ఉపాధి హామీ ద్వారా మొత్తం చేపట్టిన పనులు 18,191, పూర్తి అయినవి 4,579, ప్రగతిలో 13612 పనులు**

**-రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలు**

**-ప్రతి కుటుంబానికి వందశాతం మేలు చేకూరేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

పల్లె సీమల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు



ముందుకు వేస్తోంది. పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచనతో కూటమి సర్కార్... 'పల్లె పండుగ' పేరుతో రాష్ట్రంలో నూతన కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల అభివృద్ధికి ఒక కీలక ముందడుగు వేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024 ఆగస్టు 23న అన్నమయ్య జిల్లాలోని 501 పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి పల్లె సీమలలో గోకులాలు, ఉద్యాన పండ్ల తోటల పెంపకం, ఫారం పాండ్లు, సిసి రోడ్ల నిర్మాణాల పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి హామీ పథకం ద్వారా అన్నమయ్య జిల్లాలో రూ.129 కోట్లతో గోకులాలు, ఫారం పాండ్లు, ఉద్యాన పండ్ల తోటల పెంపకం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్



చామకూరి శరవేగంగా పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేశారు. ఈ మేరకు గ్రామాలలో సుస్థిర ఆస్తుల కల్పన నిమిత్తం విస్తృతంగా పనుల అమలుకు జిల్లా యంత్రాంగాన్ని వేగవంతం చేశారు. డ్వామా మరియు పంచాయతీరాజ్ శాఖలను సమన్వయపరిచి గ్రామీణ ప్రాంతంలో రైతుల జీవన ప్రమాణాలు మరియు నికర ఆదాయ మార్గాల పెంపుదల కార్యక్రమాల అమలును ముమ్మరం చేశారు. గత ఐదు సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతంలో నిర్వీర్యమైన గోకులాలు, ఫారం పాండ్లు, పండ్ల తోటల పెంపకం, సీసీ రోడ్ల నిర్మాణం పనులు కూటమి ప్రభుత్వం చేపట్టడంతో గ్రామీణ ప్రాంతంలో రైతులు, ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



**గోకులం నిర్మాణంలో... మూడో స్థానంలో జిల్లా**

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలో పాడి మిగతా 2లో

## ప్లాస్టిక్ రహిత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పిలుపు





**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పులంపేట మండలం దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు..ప్లాస్టిక్ రహిత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కలర్ పేపర్స్ ఉపయోగించి ఉపాధ్యాయులు రమణ ఆధ్వర్యంలో విద్యార్థులే స్వయంగా మూడు రంగుల జండాలు, పాకెట్ బ్యాడ్జ్ లు,తలకు త్రివర్ణ టోపీలు తయారు చేశారు. అట్ట ముక్కలతో పిల్లలు చేసిన ఎర్రకోట నమూనా,భారత దేశ నమూనా,త్రివర్ణ పతాక పువ్వులు,గ్రీటింగ్ కార్డ్స్ ఎంతగానో ఆకర్శించాయి.ఉపాద్యాయుడు రమణ మాట్లాడుతూ ఇప్పుడు వస్తున్న ప్లాస్టిక్ జండాలు..బ్యాడ్జిస్.. వాడకుండా ఇలా పేపర్ తో పిల్లల తో తయారు చేయిస్తే వారు సృజనాత్మకంగా ఆలోచించి అనేక నమూనాలు చేయగలరని ,...వారే తయారు చేశారు కావున చాలా సంతోశిస్తారని అన్నారు.తమ పాఠశాలలో గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పిల్లలకు వ్యాస రచన,చిత్ర లేఖనము,వివిధ ఆటలు పోటీలు నిర్వ హించామని గెలుపొందినా వారికి మంచి బహుమతులు ఇస్తున్నామని అన్నారు.

## మిట్స్ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ ర్యాలీ




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఎన్.ఎస్.ఎస్ వారు కురబలకోట రెవిన్యూ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగళ్లు పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కురబలకోట తహశీల్దార్ తపస్విని పట్టణ ప్రజలకు మరియు విద్యార్థులకు ఓటు హక్కుపై మరియు నమోదు గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ టీటీపీఎస్://ఓటర్స్.ఈసీఐ.జిఓవి.ఇన్ అను వెబ్సైట్ అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని,ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ (వీహెచ్ఎ)ను మొబైల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని కూడా ఈ సేవలను పొందవచ్చునన్నారు.ఇదే కాకుండా స్థానిక బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ),ఓటరు నమోదు అధికారి (ఈఆర్వో)ను కలసి సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి అందజేయాల్సి ఉంటుందన్నారు.ఓటరు నమోదు కోసం కొత్తగా దిగిన ఫొటోతోపాటు అడ్రస్,బర్త్ డీటెయిల్స్ కోసం పదో తరగతి మార్కుల జాబితా,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,పాన్‌కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,విద్యుత్ బిల్లు డిమాండ్ నోటీసు,గ్యాస్/బ్యాంక్ పాసుపుస్తకాలు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు.దేశ భవిష్యత్ ప్రతి విద్యార్థి చేతిలో ఉందని ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు.ఓటు వచ్చిన తరువాత తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కురబలకోట అర్.ఐ బాల సుబ్రహ్మణ్యం,వి.అర్.వో ఖాదర్ బాషా,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం

### - అధిక సంఖ్యలో హాజరైన భక్తులు, ప్రజలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విశ్వ విష్ణు సహస్రనామ సంస్థాన్ (చెన్నై) విశ్వాస్ గ్లోబల్ టీం మరియు విశ్వాస్ మదనపల్లె సత్సంగ్ ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.శనివారం స్థానిక కదిరి రోడ్డు శ్రీకృష్ణ కళ్యాణ మండపం నందు జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామి వారి కృపాకటాక్షానికి పాత్రులు అయ్యారు.ఇందులో భాగంగా సమస్త మానవాళిని ఉద్ధరించడానికి పుట్టిందే విష్ణు సహస్రనామమని పేర్కొన్నారు.ఈ స్తోత్ర పారాయణం సకల వాంఛితార్థ ఫలదాయకమని,స్తోత్ర పఠనము విశ్వరక్షయని హిందువుల నమ్మకం.విశ్వశాంతికై ఒక్కొక్క రాశికి ఒక్కొక్క ఆవృత్తి చొప్పున 12 రాశులకు 12 ఆవృత్తులు స్వామివారికి ప్రీతికరమైన తులసిదళములతో విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.అలాగే జ్ఞానోదయ పాఠశాల విద్యార్థులచే విష్ణుసహస్రనామ పారాయణము అలరించింది.శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత మార్పురి శశిధర్ రావు వారి కుటుంబ సభ్యులు మరియు విశ్వాస్ మదనపల్లె సత్సంగ సభ్యులచే జరిగిన కార్యక్రమంలో సుప్రభాతం, అభిషేకం,కళ్యాణోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి.



## హంద్రీ-నీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి)**వ్యవసాయం సజీవంగా బ్రతకాలంటే కనీసం 30 శాతం వ్యవసాయ భూమికి సాగునీరు అందించాల న్నారు.హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80,000 అనంతపురం జిల్లాలో రెండు దశల కింద 3,45,000,కడప జిల్లాలో 37,500,చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి వుంది.అయితే ప్రస్తుత కాలువ సామర్థ్యం అందుకు అనుగుణంగా లేదన్నారు.కావున వరద కాలంలో ఎక్కువ నీటిని తీసుకోవడానికి వీలుగా పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతామని 2019లో అనంతపురం జిల్లా పామిడి బహిరంగసభలో ముఖ్యమంత్రి హెరీదాలో చంద్రబాబు నాయుడు ప్రకటించారని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం హంద్రీ-నీవా కాలువ గురించి పట్టించుకోలేదని తెలిపారు.కాలువ వెడల్పు కోసం రైతులు,రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఆందోళనల తర్వాత జూన్ 07,2021న జివో నెంబర్ 29 విడుదల చేసింది.రాయలసీమ జిల్లాలకు హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా దాదాపు 6 లక్షలకుపైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. మదనపల్లి ప్రజల త్రాగునీరు కోసం చిప్పిలి సమ్మర్ స్టోరేజీని ఏర్పాటు చేశారని,కాని రెండు దశాబ్దాలకు పైన గడుస్తున్న కేవలం మరువపనులు పూర్తిచేయలేని పరిస్థితిలో పాలకులు ఉన్నారని,కేవలం 15 కోట్లు ఖర్చు చేస్తే సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తిచేసి ఉంటే మదనపల్లి ప్రజలకు తాగునీరు అందేవన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబశివ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి కార్యవర్గ సభ్యులు తిరుమల,మాధవ్,సూరి,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

**(మొదటి పేజీ తరువాయి)**వచ్చినా నిష్పక్షపాతంగా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మన విధిగా బాధ్యతాయుతంగా వినియోగించుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కొత్త ఓటర్ల నమోదుపై ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు ప్రతి ఏటా ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో మనం బాగస్వాములమై ఓటరు నమోదు పై అవగాహన పెంచాలన్నారు. అలాగే దొంగ ఓట్లను నివారించాలన్న లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం ఓటుకు ఆధార్‌ను అనుసంధానం చేయడం నూతన అధ్యాయం అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున ప్రతీ ఏటా బూత్‌స్థాయిలో, ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతోందన్నారు. ఓటుహక్కును ఆన్‌లైన్‌లోనూ పొందేందుకు వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఓటుహక్కును దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటు అమ్మలాంటిది ఓటును అమ్ముకోరాదని అన్నారు. దుర్వినియోగం చేయరాదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరవ్వగా ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,ఆర్డీవో జాన్ ఇర్విన్, పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో పవిత్రమైంది

**(మొదటి పేజీ తరువాయి)**దేశంలోని పౌరులకు ఓటుహక్కు ఓ ఆయుధం లాంటిదన్నారు.ఓటుహక్కు లేనివారు ఎవరైనా ఆయా పరిధిలోని బిఎల్వోలు,గ్రామ,వార్డు సచివాలయాలల్లో నమోదు చేసుకోవచ్చునన్నారు.అనంతరం తహసిల్దార్ ఖాజాబీ మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు.ఇక్కడ ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అన్నారు.ఓటు యొక్క ప్రాముఖ్యతను యువతి,యువకులు,దేశ పౌరులు తెలుసుకోవాలన్నారు.అనంతరం ఓటును మించినది ఏదీ లేదని,నేను కచ్చితంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శేషాద్రి,వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది,సబ్ కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి భళా! గ్రామాలకు ప్రగతి కళ!



**(మొదటి పేజీ తరువాయి)** రైతుల ప్రయోజనార్థం గోకులం పథకం పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులు తమ స్థలం అనుకూలతను బట్టి గోకులం నిర్మాణానికి రెండు పశువులు ఉన్నవారికి యూనిట్ ధర రూ.1.15 లక్షలు, నాలుగు పశువులు కలిగిన వారికి రూ.1.85 లక్షలు, ఆరు పశువులు కలిగిన వారికి రూ.2.30 లక్షలు ఉపాధి మెటీరియల్ నిధులు మంజూరు చేశారు. ఇందులో కేవలం రైతులు 10 శాతం భరించగా, మిగిలిన 90 శాతం ఉపాధి నిధుల నుంచి మంజూరు చేశారు. అదేవిధంగా 20 గొర్రెలు/మేకలకు షెడ్లు వేసుకునే వారికి యూనిట్ ధర రూ.1.30 లక్షలు, 50 గొర్రెలు/మేకలు కలిగిన వారికి రూ.2.30లక్షలు, అలాగే కోళ్ల ఫారాలకు 100 కోళ్లు పెట్టుకున్న వారికి షెడ్డు నిర్మాణానికి ఒక యూనిట్ కు రూ.87 వేలు, 200 కోళు ఉన్నవారికి రూ.1.32 లక్షలు మంజూరు చేశారు. మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకం దారులకు 70 శాతం రాయితీతో ఉపాధి మెటీరియల్ నిధులను మంజూరు చేశారు.జిల్లాలో మొత్తంగా 1144 షెడ్ల నిర్మాణానికి రూ.25 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే 863 షెడ్లు నిర్మాణం పూర్తికాగా... మిగిలినవి తుది దశలో ఉన్నవి. జనవరి మాసాంతం నాటికి వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేయనున్నారు. మినీ గోకులం నిర్మాణం అంశంలో రాష్ట్రంలో జిల్లా మూడవ స్థానంలో ఉంది.

**ఫారం పాండ్లు, ఉద్యాన తోటల పెంపకం**

అలాగే జిల్లాలో రూ.12 కోట్ల అంచనాతో 4వేల ఫారం పాండ్లు మంజూరు కాగా... 1330 పనులు చేపట్టి ఇప్పటికే 203 పనులను పూర్తి చేశారు. మిగిలినవి పురోగతిలో ఉన్నవి. సన్న చిన్న కారు రైతుల సుస్థిర అభివృద్ధి కోసం రూ.41.25 కోట్ల అంచనాతో 3630 ఎకరాలలో 100శాతం రాయితీతో మామిడి, సపోటా, చీని, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. పాధాన్యత పరంగా నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంది.

**పశువుల భద్రతకు భరోసా ఏర్పడింది**

సన్న కారు రైతులమైన మేము పశువుల పై ఆధారపడి జీవిస్తున్నాం. మాకు 6 పశువులు ఉన్నవి. ఇంతకుముందు అవి వానకు తడుస్తూ ఉండడం వల్ల వాటి ఆరోగ్యం పై దిగులుగా ఉండేది. గత ప్రభుత్వంలో పశువుల షెడ్లకు నిధులు మంజూరు కాలేదు. పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు..:- **గుర్రాల రాధమ్మ, మహిళా పాడి రైతు, అంగళ్లు గ్రామం, కురబలకోట మండలం**



**గ్రామీణ ప్రాంతాలలో మన్నికైన ఆస్తులు సృష్టి**

జిల్లాలో గ్రామాభివృద్ధికి తోడ్పడే పనులు అన్నీ కూడా ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేయడం జరుగుతున్నది. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో డ్వామా శాఖ ద్వారా మొత్తంగా 18,191 పనులు చేపట్టగా, 4579 పనులు పూర్తి చేయడం జరిగింది. 13,612 పనులు ప్రగతిలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో పనుల కల్పన ద్వారా ఇప్పటి వరకు వేతనాల రూపంలో రూ.193 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.52 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధిలోకి వచ్చే విధంగా పనులు కల్పించడానికి కృషి చేస్తున్నాం. తద్వారా గ్రామాలకు అవసరమైన ఆస్తులను కల్పించి నికర ఆదాయ మార్గాల పెంపుదలకు, ప్రతి కుటుంబానికి వందశాతం మేలు చేకూరడడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది.:-**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

రాష్ట్రంలో పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. గత ప్రభుత్వం గోకులం బిల్లులను నిలిపివేసి రైతులను ఇబ్బంది పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకం ద్వారా విరివిగా నిధులను మంజూరు చేస్తోంది. రైతులు తమకు నచ్చిన రీతిలో వారి స్థల అనుకూలతను బట్టి కేవలం 10 శాతం వ్యయంతో గోకులం షెడ్లు నిర్మించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. తద్వారా ఈ పథకానికి రైతుల నుంచి విపరీతమైన ఆదరణ లభిస్తోంది. చిన్న సన్న కారు రైతులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం దారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకోవాలి. నియోజకవర్గంలో దాదాపు 300 షెడ్లు మంజూరయ్యాయి. వాటన్నిటిని త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలలో ప్రగతి కళ కనిపిస్తోంది.:- **రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



# బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఓటు హక్కు సంపన్న కుటుంబం వాళ్లకి మరియు 21 సంవత్సరం నిండిన వారికి మాత్రమే కలిగి ఉండేది,కానీ నేడు 18 సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరూ ఎటువంటి కుల,మత,భాష,ప్రాంతా బేధాలు లేకుండా అందరూ సమానంగా పొందుతున్నారన్నారు.ఈ ఓటు హక్కును పొందడానికి ప్రస్తుతం వార్డు సచివాలయాలలో అప్లై చేసుకుని ఓటు హక్కును పొందాలని తెలియజేశారు.అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి ప్రసంగిస్తూ నేటివిద్యార్థులే రేపటి ఓటర్లు కావున ప్రతి విద్యార్థి ఓటు హక్కు పైన అవగాహన కలిగి ఉండాలని,ఈ ఓటు హక్కు రాజ్యాంగం ప్రసాదించే పవిత్రమైన హక్కు, దీని గురించి తల్లిదండ్రులను ప్రజల్లోనూ అవగాహన పెంపొందించాలి అని నేటి యువతే దేశానికి భవిత కాబట్టి ముఖ్యంగా యువతలో ఓటు హక్కు పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని,మంచి నాయకత్వాన్ని భవిష్యత్తులో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసి, విద్యార్థుల అందరి చేత మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ చేత జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.చివరిగా కళాశాల విద్యార్థులు మరియు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్ల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు సాయి శంకర్ రెడ్డి,అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లిలో భారీ ర్యాలీ




**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మూడు రోడ్లు కూడలి నుండి కళాశాల విద్యార్థులతో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహిస్తూ, ఓటర్లను చైతన్య పరుస్తూ 18 సంవత్సరాలుని నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకొని భారతీయ పౌరులుగా ఓటు హక్కును పొంది భారత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి భారతీయులు జన్మ హక్కు అని కావున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం మండల స్థాయి అధికారులు ఓటర్లకి ప్రశంస పత్రాలు అందజేసి ఓటు హక్కు వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ అందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసులు గారితో పాటు, ఎంపిడిఓ రెడ్డెన్న , ఎస్సై రవీంద్రబాబు, ఏఎస్ఐ మస్తానయ్య , డిప్యూటీ తహసిల్దార్ హరి ప్రసాద్ తో పాటు అన్ని మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి,తో పాటు విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# జగడంపల్లి సిసి రోడ్ నిర్మాణానికి భూమి చేసిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని కోడూరు పంచాయతీ జగడంపల్లి నందు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన లిప్రభుత్వ విప్ రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం రైల్వే కోడూరు పట్టణం నందు ప్రతి వీధిలో పర్యటించి అక్కడ ప్రజల అవసరాలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించారు, ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే భారీ ర్యాలీ




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి టోల్గేట్ వరకు విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని ఓటును అమ్మరాదు, కొనరాదని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అధికారి లీలారాణి, తహశీల్దార్ ముంతాజ్, అధికారులు, అంగన్వాడి అధికారి, వర్కర్లు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర పార్థవదేహానికి నివాళులర్పించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం బోటుమీద పల్లె హరిజనవాడలో కొవ్వూరు సుబ్బరాయుడు కుమారుడు కొవ్వూరు ధర్మేంద్ర గుండెపోటుతో మరణించగా వారి పార్థవదేహానికి పూలమాలవేసి వారికి నివాళి అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయకులు పాల్గొన్నారు.



# వాసవి,వనిత క్లబ్స్ ఆధ్వర్యంలో వెలుగులో ఆయుర్వేదిక్ మెడికల్ క్యాంపు

## - వృద్ధులు,చిన్నారులకు ఉచితంగా వైద్యపరీక్షలు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో దివ్యాంగులు,విద్యార్థులకు మరియు వృద్ధాశ్రమం వృద్ధులకు డయాబెటిక్,బీపీ పరీక్షలు పట్టణంలోని శ్రీహిత హాస్పిటల్ సౌజన్యంతో ఆయుర్వేదిక్ ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగిందని మదనపల్లి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పొన్నగంటి అమరనాథ్ మరియు వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఎం.శ్వేతాలు తెలిపారు.శనివారం జరిగిన ఈ క్యాంపుకు వెలుగు సంస్థ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి మరియు వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ మెంబర్స్ హాజరయ్యారు.ఇందులో డాక్టర్ రూపేష్ మరియు డాక్టర్ బి.మునీశ్వరిలు సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారందరికీ ఒక నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ ఏ.జ్యోతి,ఎం.నగేష్ మరియు బికే అనిల్,బిస్కెట్ చంద్ర, వాసవి క్లబ్ సెక్రటరీ పి.మునిరాజ్,కోశాధికారి కే.కిషోర్ బాబు,వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఎం.శ్వేతా,సెక్రటరీ జి.భానురేఖ,ట్రెజరర్ బి.సంధ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ అమరనాథ్ మరియు వనిత క్లబ్స్ ప్రెసిడెంట్ శ్వేతాలు మాట్లాడుతూ తాము పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎల్లప్పుడు ముందుంటామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో వాసవి,వనిత క్లబ్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు.

# ఘనంగా ఓటర్ల దినోత్సవం





**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు పట్టణంలోని తాసిల్దార్ మెహబూబ్ చాంద్ ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి టోల్గేట్ ప్రధాన రహదారి వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓటర్ల దినోత్సవం పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా సీనియర్ సిటిజెన్లను సన్మానించడం, ఓటర్లను అమ్ముకోవడం ఓటర్లు దగా చేయడం మానుకోవాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీదేవి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మండలంలోని విపిఆర్ కండ్రిక గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీలో బిజెపి నాయకులు ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బిజెపి నాయకులు దాసరిరాజు జై ప్రకాష్ వర్మ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించి ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పాల్గొన్న వారికి ఓటు విలువను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ దాసరి రాజు విజయ్ వర్మ. రామచంద్ర రాజు, ఆర్ జయప్రకాష్ వర్మ, కూటమి నాయకులు, వీఆర్వో నరేంద్ర, వి ఎల్ వో శివ పాల్గొన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం తృతీయ సంవత్సరం విద్యార్థులకు కెరియర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు .బెంగళూరుకు చెందిన అస్లిలెర్న్ టెక్నాలజీ నుండి మేనేజింగ్ డైరెక్టర్ అలీ అండ్ టీం విద్యార్థులకు కెరీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎస్.లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వారి నైపుణ్యాలను చదువుతోపాటు పెంపొందించుకోవాలని కోరారు.నైపుణ్య సామర్థ్యం కలిగిన విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలు సాధించడం సులభతరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు హెచ్.ఓడీలు,ప్లేస్మెంట్ ఆఫీసర్స్ మనోజ్ కుమార్,సి.మనోజ్ కుమార్ పాల్గొన్నారు.



# బి.కొత్తకోటలో ఓటుహక్కుపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల వారి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు మీదుగా జ్యోతి బస్టాండ్ వరకు కళాశాల విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం జ్యోతి బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలువురు వయోవృద్ధులను అధికారులు ఘనంగా సన్మానించారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఓటు హక్కే కీలకమని,ఓటు వేయడం పౌరుల హక్కు మాత్రమే కాదు,బాధ్యత కూడా అని తహసీల్దార్ మొహమ్మద్ అజారుద్దీన్ పేర్కొన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జి.వి. పల్లవి,మేనేజర్ రమాదేవి,డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ అన్సారి,ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్,రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వైదేహి ఆసుపత్రి వారిచే నేడు ఉచిత వైద్యశిబిరం

**- రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ పిలుపు**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బెంగుళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ తెలిపారు.శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యులతో కలసి కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం నందు క్యాన్సర్,గుండె,కిడ్నీ,షుగర్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ,న్యూరాలజీ, వ్యాధులతో బాధపడు తున్నవారు వైద్య నిపుణులచే చికిత్సలు పొందవచ్చునన్నారు.మదనపల్లి పట్టణం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు.ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం ద్వారా ఉచితంగా శస్త్ర శిక్షలు చేయబడునని వివరించారు.కావున ఈ సదావకాశాన్ని సమాజంలోని అన్నివర్గాల ప్రజలు,ఉద్యోగులు,కార్మికులు, వయోవృద్ధులు, యువత, మహిళలు,రైతులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాయల్ యూత్ సొసైటీ మరియు రాయల్ మహిళా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్య శిబిరంలో అందరికీ ఆరోగ్యం అందించడమే తమ ఏకైక లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుంకర రామచంద్ర,సాతిరి నాగరాణి,సౌజన్య,వరప్రసాద్,నళిని, దాకరాజు,దివ్యశ్రీ,గుర్నాజ్ లు పాల్గొన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

**- 21 మంది విద్యార్థులకు ఉద్యోగాలు**






**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం బెంగుళూరుకు చెందిన ఉగ్యాన్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు,మొదట హెచ్ఆర్ పవిత్ర,మేనేజర్ లీల కృష్ణ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన విధుల గురించి వివరించారు.అనంతరం విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 67 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,హెచ్ఆర్ రౌండ్ నిర్వహించి 21 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఎంపిక అయిన విద్యార్థులు హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్‌గా,అకౌంటెంట్లుగా,డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ గా పనిచేయాల్సి ఉంటుందని,వారికి సంవత్సరానికి రూ.3 నుంచి రూ.6 లక్షల వరకు వేతనం లభిస్తుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రమణా రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**నందలూరు మేజర్ న్యూస్:**నందలూరు మండలం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల తహసీల్దార్ అమర్నాథ్ అధ్యక్షతన జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అమర్నాథ్ మాట్లాడుతూ ఓటు అనేది భారత దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి హక్కు అని అన్నారు. భారత రాజ్యంగ లో పొందుపరిచిన విధంగా ఓటు హక్కును ప్రతి పౌరులు ఉపయోగించు కోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ శాలువాతో సన్మానించి వారికి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులతో బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ జయ భారతి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రౌఫ్ భాష, విఆర్వోలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎఎస్ఐ సుబ్బరాయుడు

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలో గల ప్రధాన రహదారి లో తిరిగే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ఉపయోగించాలని ఎఎస్ఐ సుబ్బరాయుడు. తెలియజేశారు. ఈ సందర్భంగా రోడ్డుమార్గాన తిరిగే వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్లక్షం వహిస్తే భారీగా జరిమానా విధించడం జరుగుతుందని ఆయన అన్నారు. వాహన దారులు లను ఆపి హెల్మెట్ తమ ప్రాణాలకు రక్ష అని , అలాగే వాహన కి సంబంధించిన పత్రాలు తప్పని సరి అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని తెలియజేశారు.



# ఓటుహక్కుపై ప్రజలకు విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులచే అవగాహన




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులచే నేషనల్ ఓటర్స్ డేను పురస్కరించుకొని తెట్టు పంచాయతీలో వివిధ పల్లెలో ప్రజల నందు ఓటు యొక్క ఉద్దేశం మరియు ప్రాముఖ్యత తెలియజేస్తూ ఓటు కలిగిన ప్రతి పౌరుని కలిసి వారితో ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగినది.పౌరుని యొక్క ఓటు వృధా కాకుండా కచ్చితంగా సద్వినియోగపరుచుకొని ఒక బలమైన నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు.దీనిపై విశ్వం విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ అర్షదలి మరియు అధ్యాపకులు ప్రజలకు తెలియజేయడం జరిగింది.స్థానిక సమాజంలో ఓటింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు ఓటు వేయడం యొక్క డెమొక్రటిక్ హక్కును ప్రోత్సహించటం కోసం విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నిర్వహించిన (ఎన్ఎస్ఎస్) సమావేశంలో జాతీయ ఓటర్లను చైతన్య పరచడం జరిగినది.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం స్థానిక సముదాయంలోని ఓటర్లు వారి ఓటుపై అవగాహన పెంచడం మరియు ప్రజల భవిష్యత్తును తిరగరాయటానికి ఎన్నికలలో చురుకైన పాల్గొనడం ఎలా అనేది తెలియజేశారు.జాతీయ ఓటర్ల దినం యొక్క ప్రాముఖ్యతను మరియు ఎన్నికలలో చురుకైన పాత్ర కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు ఈ దేశ భవిష్యత్తును నిర్మించడంలో ఓటు చాలా ప్రాధాన్యమని డాక్టర్ డి.రమణ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమ ఉద్దేశం ప్రతి 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు వారి ఓటును సద్వినియోగపరచుకోవాలని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# కె.వి.పల్లి బాలిక విద్యాలయంలో సామాజిక తనిఖీ చేసిన



**కేవి పల్లి మేజర్ న్యూస్:** కె.వి.పల్లి మండలం, వగళ్లలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో స్టేట్ రిసోర్స్ పర్సన్స్ నరేష్ మరియు ఆనంద్ నేతృత్వంలో సమగ్రమైన సామాజిక తనిఖీ నిర్వహించబడింది. ఈ తనిఖీలో పాఠశాల యొక్క మౌలిక సదుపాయాలు, ఆహారం, పరిపాలన, భద్రత, వృత్తి విద్య, విద్యార్థుల అభివృద్ధి మరియు ఉపాధ్యాయుల పనితీరు వంటి అన్ని అంశాలను 179 ప్రశ్నల ఆధారంగా విశ్లేషించారు. సామాజిక తనిఖీలో పరిశీలించి మౌలిక సదుపాయాలు భవనాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, శౌచాలయాలు, నీటి సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం యొక్క నాణ్యత, పరిశుభ్రత మరియు పోషక విలువలను పరిశీలించారు. పాఠశాల యొక్క పరిపాలనా వ్యవస్థ, ఆర్థిక నిర్వహణ మరియు పారదర్శకతను పరిశీలించారు. విద్యార్థుల భద్రత కోసం తీసుకున్న చర్యలు, భవనాల భద్రత మరియు అగ్నిమాపక వ్యవస్థలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే వృత్తి విద్య శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను పరిశీలించారు. అధ్యాపకుల అర్హతలు, బోధన పద్ధతులు, విద్యార్థుల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థుల శారీరక అభివృద్ధి కోసం అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణి మరియు బోధన బోధనేతర సిబ్బంది ఈ తనిఖీలో పాల్గొని, నిపుణుల సూచనలను స్వీకరించారు.

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో అన్నమయ్య జిల్లా విద్యార్థులు విజయకేతనం




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ నెల 20 నుండి 25 వ తేది వరకు పుదుచ్చేరిలోని ఓల్డ్ పోర్ట్ గ్రౌండ్ నందు నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో అన్నమయ్య జిల్లా కలకడ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు మహమ్మద్ సుహేల్ మరియు రెహాన్ లు గ్రూపు విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి తెలిపారు.ఈ పోటీలలో దక్షిణ భారతదేశానికి చెందిన ఎనిమిది రాష్ట్రాల నుండి 270 ప్రాజెక్టులను ప్రదర్శించార న్నారు. సుహేల్, రెహాన్‌లు ప్రదర్శించిన బయోఎంజైన్స్ అను ప్రాజెక్టు గ్రూపు విభాగము నుండి దక్షిణ భారతదేశ సైన్స్ ప్రదర్శనలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ సెల్వం, విద్యాశాఖ మంత్రి నమశ్శివాయం చేతుల మీదుగా రూ. 2000/- నగదు, మెమెంటో, ప్రశంసా పత్రాలను వీరు అందుకొన్నారన్నారు. వీరికి సుమతి గైడ్ టీచర్ గా వ్యవహరించారు. సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలో దక్షిణ భారతదేశ స్థాయిలో అన్నమయ్య జిల్లా కీర్తి పతాకాన్ని ఎగరవేసిన విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం, ఉప విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపల్ మలామ్ షా వలి అభినందించారు.

# ఓటర్ల దినోత్సవంగా భారీ అవగాహన ర్యాలీ

**రాజంపేట మేజర్ న్యూస్:** యువతి యువకులందరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అలా చేసుకున్నప్పుడు దేశభవిషత్తు, అభివృద్ధికి పునాది ఏర్పడుతుందని రాజంపేట సబ్ కలెక్టర్ నిధియా దేవి తెలిపారు. శనివారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం సభ భవనంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. చివరగా పాత బస్టాండ్ నాలుగు కూడలి రోడ్డులో మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ సిటీ జనులను నూతన ఓటర్లను వికలాంగ ఓటర్లను సత్కరించారు. సీనియర్ సిటిజన్ రిటైర్డ్ తాసిల్దార్ ఓ.రామచంద్రయ్య ను మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, స్థానిక తహసిల్దార్ పీర్ మున్ని, సబ్ కలెక్టర్ నిధియా దేవి వీరందరూ ఆయనకు సన్మానం చేశారు. రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, పాల్గొ న్నారు.



# ఎమ్ఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర కుమార్



**కేపల్లి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండల రెవిన్యూ అధికారిగా నరేంద్ర కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు . ఇక్కడ పనిచేస్తున్న మండల రెవెన్యూ అధికారి క్రాంతి కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు విద్యార్థులు వారి పనుల నిమిత్తం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా సకాలంలో పనులు చేయించి ఇస్తామని నరేంద్ర కుమార్ తెలిపారు.

# డాక్టరేట్ అందుకున్న షేక్ అబ్దుల్ ఖాదర్



**రాజంపేట మేజర్ న్యూస్:** హైదరాబాదులోని ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఇంద్ర బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో శనివారం రాజంపేట విభిన్న ప్రతిభావం తుల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్ కు డాక్టరేట్ అందించడం జరిగినది. గత 20 సంవత్సరాలుగా చేసిన సేవలకు గాను తెలంగాణ రాష్ట్రంలోని ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వారు ఈ అవార్డును అందజేయడం జరిగినది. ఈ అవార్డు రావడం వలన మాపై ఇంకా ఎంతో బాధ్యత పెరిగిందని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డు మాకొక ఇన్స్పిరేషన్ గా ఉపయోగపడుతుందని రాజంపేట అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ తెలియజేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చారి అధ్యక్షతన సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శనివారం జడ్పీ హైస్కూల్ నందు బహుమతుల ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డా. కళ్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. అనంతరం అతని చేతుల మీదుగా ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో చురుకుగా ఉండాలని, సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థి ఉద్యమాలే కాకుండా విద్యార్థులకు ఆటల పోటీలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కౌశిక్, వంశి, ఆల్బర్ట్, చరణ్, వినయ్, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

### మద్యం సేవించి వాహనాలు నడపరాదు
### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : 36వ జాతీయ రహదారి భద్రత ఉత్సవాల సందర్భంగా పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలలో శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ టూ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో హెల్మెట్ కు తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేయు సమయాల్లో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడాలని, వాహనదారులు వారి వాహనాలకు సంబంధించిన రికార్డులు దగ్గర ఉంచుకోవాలని, ట్రాఫిక్ ఏమనిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చునని లయోలా కాలేజీ విద్యార్థులకు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ హాజీవలి, లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు, మోటార్ వెహికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర లేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



వేంపల్లె, మేజర్‌న్యూస్: చిత్ర లేఖనం పోటిల్లో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు హెచ్ఎం శివ మునెమ్మ, డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్ లు తెలిపారు. శనివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటిలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన రామ చరణ్, ధనుంజయ్, హమీద్, భువనేశ్వర్, ఫాజిల్, శివనందులు ప్రతిభ చూపినట్లు చెప్పారు. చిత్ర లేఖనంలో విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించడం సంతోషకరమని చెప్పారు. చిత్ర లేఖనంలో ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎం శివ మునెమ్మ అభినందించారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది

### ట్రిపుల్ ఐటి పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్




వేంపల్లి, మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ఆర్కే ర్యాలీ క్యాంపస్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 6,8, 14 సిబ్బంది సంయుక్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవాన్ని భారతదేశం అంతటా నిర్వహించడం ఆనవాయితీ. ట్రిపుల్ ఐటీ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటి పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి పౌరునికి వజ్రాయుధం లాంటిదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తెలిపారు సమాజానికి మంచి చేసే ప్రజా ప్రతినిదులను ఎన్నుకోవాలని అన్నారు ప్రతి భారతీయుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మాస్ క్లీనింగ్ చేసి క్యాంప్ క్యాంపస్ ఆవరణం అంతట శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె దీప్తి ,ప్రోగ్రాం ఆఫీసర్లు తిరుపతి రెడ్డి, అపర్ణ, కోనప్ప విశ్వనాథరెడ్డి ,ఇందుమతి, అనిల్ కుమార్ రెడ్డి, విద్యార్థులు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ శోభన్ బాబు




యర్రగుంట్ల మేజర్ న్యూస్ : ఓటు హక్కు వినియోగించుకోవడం మన బాధ్యత ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తహసిల్దార్ శోభన్ బాబు అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ముద్దనూరు రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులతో నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శోభన్‌బాబు మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ర్యాలీలు, నినాదాలతో పుర వీధులు మారుమ్రోగాయి. ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివద్ధికి ఓటు మూలస్థంభం లాంటిదని పేర్కొన్నారు. ప్రతీఒక్కరికీ ఓటు హక్కు కల్పి ప్రతీఒక్కరికీ అవగాహ న కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ఓటు హక్కు వజ్రాయు ధమని ఆ ఓటు హక్కును సకాలంలో సద్విని యోగం చేసుకొని ప్రజా పరిపాలన ఎన్నుకునే సత్తా ఒక ఓటర్ కే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అర్జున్ రెడ్డి, వీఆర్వోలు, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలోని వాలంటరీ టీచర్లకు ఉల్లాస్ కార్యక్రమం



జమ్మలమడుగు (మైలవరం), మేజర్ న్యూస్ :మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని వాలంటరీ టీచర్లకు ఉల్లాస్ కార్యక్రమం అమలుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అయినది. శిక్షణతో నేర్చుకున్న అంశాలతో పాటు చదవడం వ్రాయడం నేటి అవసరాలకు అనుగుణంగా సామాజిక ఆర్థిక డిజిటల్ న్యాయ అంశాలకు సంబంధించిన పాఠాలు మరియు కుటుంబము ఆచారవ్యవహారాలు పరిశుభ్రత ఆరోగ్యము పిల్లల పెంపకం చట్టాలు తదితర అంశాలపై పాఠ్యాంశాలు బోధించి మహిళల్లో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేయవలెను. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీఎం వెంకటరమణ ఐసిడిఎస్ సూపర్వైజర్ వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

# సచివాలయ అమెనిటీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం





పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్:పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రాముడు హౌసింగ్ డి. ఈ.రమణారెడ్డితో కలిసి జగనన్న హౌసింగ్ కాలని నందు జరుగుతున్న ఇంటి నిర్మాణాలపై వార్డు సచివాలయ అమెనిటీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలనీ యందలి ప్లాట్ నెంబరు 1 నుండి ప్లాట్ నెంబరు 4520 వరకు మరియు ప్లాట్ నెంబరు 6144 నుండి ప్లాట్ నెంబరు 6976 వరకుగల ప్లాట్లను గతంలో రాక్రీట్ సంస్థకు ఇవ్వడం జరిగినది కానీ సదరు నిర్మాణ సంస్థ తో ఇంటి నిర్మాణ ఒప్పంద కాలపరిమితి పూర్తి అయినందున పై తెలిపిన ప్లాట్ నెంబర్ల యజమానులు రాక్రీట్ సంస్థ ఇప్పటి వరకు నిర్మించగా మిగిలిన ఇంటి నిర్మాణ పనులను ప్లాట్ ఓనర్లు తమ స్వంత ఖర్చులతో ఇంటి నిర్మాణము పూర్తి చేసుకున్న యెడల సదరు మొత్తమును ఇంటి యజమాని బ్యాంకి ఖాతా నందు జమ చేయబడునని తెలయ జేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయంలో గాంధీతో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి


### షెడ్యూల్ కులాల నాయకుడు శరత్‌బాబు



కడప మేజర్ న్యూస్: ప్రభుత్వ కార్యాలయంలో గాంధీతో పాటు అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని షెడ్యూల్ కులాల నాయకుడు కోడి కూతల శరత్ బాబు డిమాండ్ చేశారు. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన గణతంత్ర దినోత్సవం నాడు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చెయ్యాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ఏర్పాటు చేసేలా అన్ని శాఖల ఉద్యోగులుకు అదేశాలు ఇచ్చి గణతంత్ర దినోత్సవం జరపాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు ఏర్పాటు చెయ్యాలన్న ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు అమలు చెయ్యడం లేదని, ఫోటోలు పెట్టకుండా నిర్లక్షం చేస్తున్నారన్నారు. తప్పక అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడాలి

**ఉపఎంపీపీ నారాయణరెడ్డి**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఉప ఎంపిపి ఎస్ ఏ నారాయణరెడ్డి అన్నారు శనివారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ సాత్రి సలోమి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు రైతుల అభివృద్ధికి పాటుపడాలన్నారు కూలీల ద్వారా చేపట్టే ఉపాధి హామీ పథకం పనులు రైతులకు ప్రజలకు ఉపయోగపడేటట్లు ఉండాలన్నారు వ్యవసాయంలో అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ప్రోత్సహించాలన్నారు వ్యవసాయంతో పాటు ఇతర అనుబంధ రంగాల్లో వారిని అభివృద్ధి చేయాలన్నారు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయించడం జరుగుతుందన్నారు. ఇంకా ప్రజల అవసరాలను గుర్తించి ఆ పనులను చేపట్టాలన్నారు వ్యవసాయం విద్య ఇరిగేషన్ వైద్యం రవాణా తదితర అంశాలపై ఆ శాఖ అధికారులు తమ నివేదికలను తెలిపారు ఈ సమావేశంలో ఈవో పి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్ మండల ఏవో శివరామ కృష్ణారెడ్డి విద్యుత్ ఏఈ వేణుగోపాల్ ఐసిడిసి సిడిపిఓ అరుణకుమారి, హౌసింగ్ ఏఈ శేఖర్ ఉపాధి హామీ పథకం పిఓ లక్ష్మీనారాయణ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు గ్రామ పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

**వైద్యాధికారి డాక్టర్: శాంత కుమార్**



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల బాకరాపురం వైద్యాధికారి డాక్టర్: శాంత కుమార్ ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య. మహాత్మా జ్యోతిబాపూలే వెనుకు బడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లోని బాలికలకు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా,బోదకాలు మెదడువాపు వ్యాధి వంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డాక్టర్: శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుంది. డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి14 రోజులలో రావచ్చు. ఇది ఆడ ఈడీస్ దోమ ద్వారా కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈడీస్ దోమ పైన తెల్లని చారులు ఉంటాయి దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. మెదడువాపు ఇది కూడా ఒక వైరస్ వలన కలిగే వ్యాధి వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిన క్యూలెక్స్ దోమ కాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది 2 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు ఈ వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువ. దోమ కాటుకు గురైన నాలుగు నుండి ఆరు రోజులకు లక్షణాలు కనిపిస్తాయి. బోధ వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈ వ్యాధి ప్రణాంతకం కాకపోయినప్పటికీ,తీవ్రమైన శారీరిక తద్వారా మానసిక ఇబ్బందులను కలుగజేస్తుంది. ముందుగా ఇది జ్వరంతో మొదలై లింఫ్ గ్రంధులు వాచి సంకల్లో గజ్జల్లో బిళ్ళలు కట్టడంతో మొదలై క్రమేనా అవయవాల వాపునకు దారితీస్తుంది. చికెన్ గున్యా వైరస్ తో ఇన్ఫిక్ట్ అయిన ఈడీస్ దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుంది. ఈ వైరస్ ఉన్న ఈడీస్ దోమ కుట్టిన 3 నుండి 12 రోజుల లోపల చికెన్ గున్యా జ్వరం వస్తుంది. అని పై వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, సురేష్ ఆరోగ్య కార్యకర్తలు ప్రేమలత, సావిత్రి ఆశా కార్యకర్త సావిత్రి. ప్రిన్సిపాల్ హరిత, సుష్మ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత తప్పనిసరి

**ఫ్యాక్టరీ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి**



కడప, మేజర్‌న్యూస్ : పరిశ్రమలలో ప్రమాదాలను నివారించడానికి ఉద్యోగులకు అవగాహన అవసరమని ఫ్యాక్టరీ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శనివారం వైఎస్ఆర్ కడపలోని ఐడిఎ పుట్లంపల్లిలోని ఎజిపి ఎల్‌సిఎన్‌జి ప్లాంట్ సమీపంలోని ఎజి అండ్‌పి సిటి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సహజ వాయువు పైప్‌లైన్‌పై ఆన్‌సైట్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్టరీలలో సంభవించే ప్రమాదాల గురించి ఉద్యోగులు, కార్మికులు తీసుకోవాల్సిన, నివారించడానికి తగిన జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎజి అండ్‌పి సిటి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగలు పాల్గొన్నారు.

## 28వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో రమణారెడ్డి**



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలో ఈనెల 28వ తేదీ మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి శనివారం తెలిపారు. మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను చర్చిస్తామని తెలిపారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**లింగాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాషిణి**



లింగాల మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా చేపట్టిన రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల పేదవిద్యార్థులకు ఒకవరం లాంటిదని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల అన్నిపాఠశాలల్లో ఉన్న విద్యార్థులందరికీ సంపూర్ణ, సమగ్ర వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి ఉన్న సూక్ష్మ, స్థూల ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి, వైద్యచికిత్సలు నిర్వహించి, ప్రమాదకర వ్యాధులను నివారించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయో గపడుతుందని లింగాల ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాషిణి పేర్కొన్నారు. రాష్ట్రీయ బాలఆరోగ్య పథకంలో భాగంగా లింగాల మండల కేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రీయ బాల ఆరోగ్యకార్యక్రమంలో పాఠ శాల విద్యార్థుల ఎత్తు, బరువు, కంటి చూపు, రక్తహీనత ఇతర అనారోగ్య సమస్యలను గుర్తించి, నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ రెడ్డి, వికలాంగుల విద్యాసహాయకులు రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, షరీఫ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఈసిఈ విద్యార్థులు యూసీఐపీఎల్ సందర్శన



వేముల, మేజర్‌న్యూస్ : పులివెందుల జేఎన్టీయూ కళాశాల నుండి ఈసిఈ విద్యార్థులు శనివారం వేముల మండలం తుమ్మలపల్లి యుసిఐఎల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా 70వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్ కింద యూసీఐఎల్ తుమ్మలపల్లె యూనిట్‌లో ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థుల సందర్శన. ఇప్పటి వరకు, 550 మంది విద్యార్థులు అత్యంత అధునాతన మైనింగ్, ఖనిజ ధాతువు ప్రాసెసింగ్ పద్ధతులను చూశారు. 70 సంవత్సరాల స్థాపనలో డిఎఈ, యూసిఐఎల్ యొక్క అనేక కార్యక్రమాల గురించి సమాచారాన్ని అందించడం ద్వారా ప్రోగ్రామ్ యొక్క యాంకరింగ్ విపిన్ కుమార్ శర్మ, అడల్ సూపడిట్ మిల్, అంజద్ అలీ, అడల్ సూపడిట్ జియాలజి ద్వారా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుమన్ సర్కార్, జిఎమ్ ఎం. మిల్ హెచ్‌ఓడి, కిషోర్ భగత్, డిజియం మెయిన్ హెచ్‌ఓడి వారు అణుశక్తి ప్రయోజనాలు, సురక్షిత శక్తి ఉత్పత్తి వైపు విద్యార్థులను ప్రేరేపించారు, యుసిఐఎల్ యొక్క అన్ని యూనిట్లు, మైనింగ్ యొక్క ముఖ్య అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. పులివెందులలోని జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్‌లు, విద్యార్థులకు డీఏఈ మెమెంటో, సమాచార బ్రోచర్‌లను పంపిణీ చేశారు. కె. లక్ష్మీ రంగయ్య, చీఫ్ సప్‌డిట్. ఇన్‌స్ట్రుమెంటేషన్ రోజువారీ కార్యకలాపాలు, మైనింగ్, ధాతువు ప్రాసెసింగ్‌లో ఎలక్ట్రానిక్స్ యొక్క అనేక అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. యురేనియం ధాతువు తవ్వకం, మిల్లులో అనేక పరికరాలు, యంత్రాల సహాయంతో తదుపరి ప్రాసెసింగ్ గురించి ప్రాథమిక వివరాలను తెలుసుకున్నందుకు విద్యార్థులు చాలా సంతోషించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమం, వర్క్‌షాప్ ఏర్పాట్లలో సహకరించినందుకు మేనేజ్‌మెంట్‌కు ప్రొఫెసర్ కె.శివ చంద్ర, ప్రొఫెసర్ బి.వి.సౌజన్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.రాజేష్, సోంజోయ్ ఛటర్జీ, వాసుదేవ్ రెడ్డి, జె.నాగేశ్వరావు, బి.వి.సుధాకర్, ఎస్.విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి హక్కు

**జాతీయ ఓట్ల దినోత్సవంలో తాసిల్దార్ ఈశ్వరయ్య**



వృద్ధురాలు చిన్నకోట్ల వెంగమ్మను సన్మానించిన తాసిల్దార్ ఈశ్వరయ్య

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని చిన్న కూడాల గ్రామంలో పోలింగ్ సెంటర్ నెంబర్ 65 పరిధిలో గల 108 సంవత్సరాల గల వృద్ధురాలికి చిన్నకోట్ల వెంగమ్మ ను లింగాల తాసిల్దార్ ఈశ్వరయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఓటు విలువ ప్రతి ఒక్కరు తెలుసుకొని మీ ఓటు మీరే స్వయంగా మీరే వేయాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కావున ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన వివరించారు. అదేవిధంగా యువత కూడా ఓటు హక్కు గురించి తెలుసుకొని అర్హులైన వారు ఓటుకు నమోదు చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ,హసనమ్మ, వీఆర్ఏ,రాములమ్మ, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన నరసింహస్వామి పుష్య మాస పూజా కార్యక్రమాలు..!





బద్వేల్, మేజర్‌న్యూస్: కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ఆరంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా స్వామి వారికి వైభవంగా పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకారముతో పుష్య మాసం చివరి శనివారం కావడంతో పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో మేధ పండితుల మంత్రోచ్చాల నడుమ స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు అనంతరం స్వామి వారిని 11 రకాల పుష్పాలతో భక్తులకు దర్శనమిచ్చేలా అలంకరించారు. స్వామి అలంకారం చూసిన భక్తులు మాట్లాడుతూ స్వామి అమ్మవారిని చూసేందుకు రెండు కళ్ళు సరిపోవడం లేదు అని అత్యంత వైభవంగా చిరు మందహాసముతో స్వామివారి దర్శనం ఇవ్వడంతో భక్తులు ఆనంద పరవ సమయారు. స్వామి వారిని దర్శించుకున్నంతసేపు మనసులో ఎంత బాధ ఉన్న కూడ క్షణాల్లో మాయం అవుతుందని, అలాగే ఇక్కడ స్వామి అమ్మవారిని ఇద్దరిని చూస్తూ ఉన్నంతసేపు ప్రత్యక్షంగా మానవ రూపంలో దర్శనం ఇచ్చేటట్లు అలంకారం చేశారని భక్తులకు స్వామి వారి మూల విరాట్ కనపడుతూ ఉంటుంది అని తెలియజేశారు, తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ మాఘమాసం ప్రారంభంతో ప్రతి శనివారం మాఘమాసం పూర్తి అయ్యేంతవరకు స్వామి వారికి పలు రకాల నది గంగా జలాలతో అదేవిధంగా సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తామని పెంచలయ్య స్వామి తెలిపారు. స్వామివారిఅభిషేక కార్యక్రమంలో పాల్గొనటం వలన పూర్వజన్మ పాప కర్మలు,పితృ శాప విమోచన,గండ దోషాలు పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులు తొలగిపోతాయని అందులోను లక్ష్మీనరసింహస్వామి శక్తి వంతులు,ఉగ్రరూపం దాల్చి తదుపరి శాంతి మూర్తిగా అవతరించిన స్వామి వారు కనుక అభిషేకంలో పాల్గొన్న చూసిన ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి పలువురు వేద పండితులు తెలియజేశారు, అభిషేక కార్యక్రమం అనంతరం స్వామి వారి దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించి,అన్నదాన ప్రసాదకార్యక్రమం నిర్వహించారు. అన్నదాన ప్రసాదానికి సహకరించిన వారు బద్వేల్ పట్టణముకు చెందిన ఎక్స్ఆర్మీ కీ"శే"ఆరవ. శ్రీనివాసులు ధర్మపత్ని నాగరత్న సహకారముతో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేదలకు అందని వైద్య సేవలు


## పనిచేయని ఎక్స్ రే పరికరం




చెన్నూరు, మేజర్‌న్యూస్: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేదలకు వైద్యం సక్రమంగా అందలేదని ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ పేదలకు వైద్యం కరువైతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వైద్యం కోసం రోగులు ఆసుపత్రికి వస్తున్నప్పటికి ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమయానికి అందుబాటులో లేరన్న ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. అరకొరగా వైద్యులు ఉన్నప్పటికీ వైద్య సేవలు అందించకుండా రోగులను చిన్న చూపు చూస్తున్నారు అనే విమర్శలు రోగుల నుంచి వినపడుతున్నాయి. ఆసుపత్రిలో పరిపాలన పూర్తిగా విఫలం అయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరికరాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించిన పాపాన పోవడం లేదని తెలుస్తోంది. సుమారు 12 లక్షలు రూపాయలతో ఎక్స్ రే పరికరాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఆ పరికరం ఒకరోజు మాత్రమే ఉపయోగించారని అనంతరం ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎక్స్ రే ఆపరేటర్ గా ఓ ఉద్యోగిని నియమించినప్పటికీ ఆ పరికరం పనిచేయకపోవడంతో అతను నిరంతరం విశ్రాంతి తీసుకోవడంతో పాటు ఓ వైద్యురాలికి కారు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారన్న విమర్శలు ఆసుపత్రి సిబ్బంది నుండి వస్తునట్లు సమాచారం. అంతేకాక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఓ నలుగురు కిందిస్థాయి సిబ్బంది ఆరోగ్య కేంద్రం పై పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. ఫార్మసిస్టులు ఉన్నప్పటికీ స్టాకిస్టులు,మెటర్నిటీ అటెండర్ ల ద్వారా రోగులకు మందులు అందిస్తుండడం వలన వారికి మందుల గురించి తెలియక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాక వైద్యులు సమయపాలన పాటించడం లేదని సాయంత్రం వేళల్లో వైద్యులు ఉండకపోవడంతో వైద్య సదుపాయం లేకుండా పోతుందని రోగులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఓటు చాలా విలువైనది

**జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలలో - 80 ఏళ్ల వృద్ధురాలికి సన్మానం..**



వల్లూరు మేజర్ న్యూస్ : ఓటు విలువైనది ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని వల్లూరు మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పార్వతి అన్నారు, మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను నిర్వహించి రెవిన్యూ అధికారులు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డితో కలిసి గ్రామంలోని 80 ఏళ్ల పైబడిన వృద్ధురాలు షేక్ కాసింబి కి ఘనంగా సన్మానం చేసి ఇంతవరకు ఎన్నోసార్లు ఓటు వేసిన ఆమె అనుభూతిని పంచుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రభుత్వ ఆదేశాల నిమిత్తము ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు, ఓటు చాలా విలువైనది 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు, ప్రజలు ఓటు తమ ఆయుధంగా తమ హక్కుగా వినియోగించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది టిడిపి నాయకులు కొప్పుల చిట్టిబాబు, మద్దూరి సురేష్, సునీల్, దాసరి శ్రీనివాసులు, రాజేష్, సద్దాం హుస్సేన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తున్న మారుతి మహాలక్ష్మి పై చర్యలు తీసుకోవాలి

**స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేసిన పిట్ పర్సన్**



బ్రహ్మంగారిమఠం. మేజర్‌న్యూస్: దివంగత మఠాధిపతి శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి మరణం అనంతరం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం రోజుకో అంశంతో వార్తల్లో నిలుస్తుంది తాజాగా దేవస్థానం అభివృద్ధిలో,ఆలయ ఆదాయం సముక్షాయనలో భాగంగా వేలం పాటలను నిర్వహించుటకు దేవాదాయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి పత్రికా ప్రకటన ద్వారా ఆహ్వానం పలకగా దానిని సవాలు చేస్తూ దివంగత మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి ద్వితీయ సతీమణి మారుతి మహాలక్ష్మి వివిధ మాధ్యమాలలో ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఇచ్చిన వేలంపాట ప్రకటన చెల్లదని అసత్య ప్రచారం చేయడం సాగింది అయినప్పటికీ వేలం పాట నిర్వహణ ప్రకటనలో పేర్కొన్న తేదీ ప్రకారం శుక్రవారంరోజు నిర్వహిస్తూ ఉండగా దానికి అడ్డు తగిలి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీని ఏ అధికారంతో మీరు వేలంపాట నిర్వహిస్తున్నారని ప్రశ్నించగా ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తనకు దేవాదాయ ధర్మాదాయ శాఖ గౌరవ కమిషనర్ అధికారాలు ఇచ్చారని వారు ఇచ్చిన అధికారాలతో నేను నా విధులు నిర్వహిస్తున్నాను అని మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు గౌరవ కమిషనర్ ను సంప్రదించండి అని సమాధానం ఇచ్చినప్పటికీ మారుతి మహాలక్ష్మి అనేక పర్యాయములు తమ విధులకు ఆటంకం కలిగించడంతో నేడు స్థానిక పోలీస్ స్టేషన్ లో మారుతి మహాలక్ష్మి పై స్థానిక ఎస్సైకి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఏ పని చేసిన అందులో ఆటంకం కలిగించే విధంగా ప్రభుత్వ అధికారుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మారుతి మహాలక్ష్మి ప్రవర్తిస్తుందని ఒక ప్రభుత్వ అధికారి తమ విధులను సక్రమంగా చేసుకోవడానికి ఆటంకం కలిగిస్తున్నటువంటి మారుతి మహాలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని గతంలో ఇలాగే ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ విషయంలోను,కనుమ పోలేరమ్మ దేవాలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలోనూ,నూతన వ్యాపార సముదాయాల నిర్మాణ విషయంలోనూ అనేక రకాలైన విషయాల్లో తమ విధులను తాము సక్రమంగా చేసుకోకుండా తమకు ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వ అధికారులైన మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తుందని, ప్రభుత్వ అనుమతితో వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడం అసత్య పదజాలంతో వారు వారు దుర్భాషలాడడం చేశారని ఇలా వారు ఆలయ సిబ్బందిని బెదిరింపులతో టెండర్ రద్దు చేసే విధంగా ప్రవర్తించడం జరిగిందని దానివల్ల ఒకరోజు వేలం పాటను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని ఇలా వేలంపాటరద్దు చేయడం వల్ల దేవస్థానంకు వచ్చే ఆదాయం పూర్తిగా తగ్గిపోతుందని, అంతేకాకుండా వేలంపాట నిర్వహిస్తున్న సమయంలో భయాందోళన వాతావరణం గురి చేయడంతో ఒక సిబ్బంది ఇటు భక్తులు మనోభావాలు దెబ్బతిన్నాయని గతంలో మారుతి మహాలక్ష్మి అక్రమంగా బియ్యాన్ని తరలిస్తుండగా దాన్ని అధికారులు అడ్డుకొని పోలీస్ స్టేషన్లో కేసును కూడా నమోదు చేశారని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ బ్రహ్మంగారిమఠంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌కి రాతపూర్వకంగా ఇచ్చిన తన ఫిర్యాదులో పేర్కొన్నారు కనుక మారుతి మహాలక్ష్మి పై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు చేశారు ఫిర్యాదును పరిశీలించిన స్థానిక ఎస్సై తగు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వారు తెలిపినట్టు వారు తెలియజేశారు.

# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం




జమ్మలమడుగు మేజర్ న్యూస్ :131-అసెంబ్లీ నియోజకవర్గము , జమ్మలమడుగు మండలము నందలి నియోజకవర్గ, మండల, బూతు స్థాయి నందు 25.01.2025 వ తేదీన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమము జరపడములో భాగంగా ర్యాలి, మానవహారం మరియు సమావేశము నందు బూతు స్థాయి అధికారులకు అవార్డులు అందజేయడం, అత్యదిక సార్లు ఓటు వేసిన సీనియర్ సిటిజెన్లను సన్మానించడం, యంగ్ ఓటర్లకు ఓటరు కార్డులు అందజేయడం మరియు ఓటర్ల ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.సాయిశ్రీ, ఎన్నికల నమోదు అధికారి,రెవెన్యూ డివిజనల్ అధికారి, జమ్మలమడుగు, పి.శ్రీనివాస రెడ్డి, తహశీల్దారు, జమ్మలమడుగు , ఎం. శివప్రసాద్, జమ్మలమడుగు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్, ఎం. వివేకానంద రెడ్డి ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్, ఎన్.సతీష్ జమ్మలమడుగు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మండల స్థాయి అధికారులు వారి సిబ్బంది మరియు స్కూల్స్ కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక సేవలకు ప్రతిరూపం వాసవి క్లబ్




పులివెందుల, మేజర్‌న్యూస్ : వాసవి క్లబ్ సామాజిక సేవలకు ప్రతిరూపమని క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి రొట్టెల వినోద్ కుమార్, ,మిట్టా మహేశ్వర గుప్తా, మెంటా హరిశంకర్ లు తెలిపారు. పులివెందుల పట్టణంల పరిధిలోని శ్రీ కన్యాకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం నిరుపేదలకు నిత్యావసరాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో పేదలను గుర్తించడం, వారిని ఆదుకునే దిశగా సేవలందించడం క్లబ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. పులివెందుల పట్టణములో మూడు కుటుంబాలను నిరుపేదలుగా ఎంపిక చేశామన్నారు. వీరికి ఏడాది పొడవునా ప్రతినెల నిత్యవసర సరుకులను చేస్తామని వారు వెల్లడించారు. 1961 అక్టోబర్ ఒకటో తేదీన హైదరాబాదులో కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వాసవి క్లబ్ ను స్థాపించారన్నారు. మొదట 11 మంది సభ్యులతో ప్రారంభమైన వాసవి క్లబ్ 2008 డిసెంబరులో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 1800 క్లబ్‌లు, అలాగే 93 వేల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తాను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవలకు అంకితమవుతామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి వీరిచే ప్రమాణ స్వీకారం చేయించిన డిస్టిక్ వి 206 ఏ గవర్నర్ ముచ్చర్ల రాధాకృష్ణమూర్తి, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అనుమల వేణుగోపాల్, క్యాబినెట్ కోశాధికారి పబ్బతి గోపాల్, డిస్టిక్ వైస్ గవర్నర్ పెండ్యాల విజయకుమార్, వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్, పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాసులు, వాసవి క్లబ్ స్టార్టెడ్ అధ్యక్షులు మాలపాటి విజయకుమార్, కొప్పరపు రాజేంద్రప్రసాద్, సిఎంపి. పద్మనాభయ్య, పబ్బతి దక్షిణామూర్తి, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ దినేష్ కుమార్, పట్టాభి రామయ్య, రీజనల్ చైర్ పర్సన్ నాగభూషణం, జోన్ చైర్‌పర్సన్ మహేంద్ర బాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టా శ్రీహరి, కాంబోజి గంగాధర, కామిశెట్టి త్రివేణి కుమార్, మేడా రమణయ్య, మేడా హరిచంద్రప్రసాద్, దుద్దె పుల్లయ్య, మిట్ట రామ్మోహన్, పెనుజూరు నాగభూషణం పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్

## టిడిపి కూటమి ప్రజలను నమ్మించి మోసగించింది :డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు అయింది. జగన్ పాలనలో పెనం మీద వుంటే కూటమి పాలనలో నిప్పుల పొయ్యిలో పడ్డట్టు అయింది. గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చే దానికి ప్రధాన కారణాలు జగన్ ప్రభుత్వ వైఫల్యాలు,కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు. ప్రజలు సూపర్ సిక్స్ హామీలను నమ్మి కూటమిని గెలిపించారు. కూటమి అధికారంలోకి వచ్చి 7 నెలలు దాటింది.కానీ సూపర్ సిక్స్ హామీలలో ఒకటి తప్ప మిగతావి అమలు కావడం లేదు.ఇంతన్న దంతన్న డే గంగ రాజు ముంతమామిడి పండన్నడే గంగరాజు అని మోహన్ బాబు నటించిన తప్పు చేసి పప్పు కూడు సినిమాలోని పాట గుర్తుకొస్తోంది. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయన్నారు. నిరుద్యోగ భృతి క్రింద నెలకు రు 3000 లు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. ఏడాదికి రు 7200 కోట్లు విడుదల చేయాలి. ఇంతవరకు పైసా ఇవ్వలేదు. ఆ విధంగా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించింది. తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15,000 లు ఇస్తామన్నారు.రాష్ట్రంలో 83 లక్షల మంది విద్యార్థులు వున్నారు.ఏడాదికి రు 12,450 కోట్లు ఇవ్వాలి.ఇప్పటివరకు పైసా ఇవ్వలేదు.ఈ విధంగా తల్లులను,పిల్లలను నమ్మించి మోసగించిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ 20,000 లు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు.రాష్ట్రంలో 53.52 లక్షల మంది రైతులున్నారు. ఏడాదికి రు 10,706 కోట్లు ఇవ్వాలి. ఇప్పటివరకు పైసా ఇవ్వలేదు. ఈ విధంగా అన్నదాతలను నమ్మించి మోసగించిందన్నారు. మహిళలు 19 ఏళ్ల నుంచి 59 ఏళ్లవరకు ప్రతి మహిళకు నెలకు రు 1500 ఇస్తామన్నారు. రాష్ట్రంలో 2.07 కోట్ల మంది వున్నారు. రు.37,313 కోట్లు ఇవ్వాలి. పైసా ఇవ్వలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ఇచ్చారు. ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. బీసీ,యస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ అన్నారు.17 లక్షల మంది వుంటారు.రు 8160 కోట్లు ఇవ్వాలి.పైసా ఇవ్వలేదన్నారు. టిడిపి కూటమి మాట తప్పింది,మడమ తిప్పిందని ఏరు దాటినంతవరకు ఓడ మల్లన్న, ధాటినాక బోడి మల్లన్న అన్నట్లుంది వాలకమన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యమైంది ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా సూపర్ సిక్స్ హామీలను చంద్ర బాబు ప్రభుత్వం అమలు చేయాలన్నారు.

# పశు వైద్య శిబిరాలకు స్పందన

## పశువైద్యాధికారి డాక్టర్ ఎం. శివజ్యోతి

కమలాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో జరుగుతున్న పశువైద్య శిబిరాలకు విషెస్ స్పందన లభిస్తుందని డాక్టర్ శివజ్యోతి తెలిపారు. శనివారం మండల పరిధిలోని నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా కమలాపురం మండలం పెద్ద చెప్పలి గ్రామం నందు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించామన్నారు పెద్ద చెప్పలి నందు జరిగిన పశువైద్య శిబిరం నందు 82 పశువులకు సాధారణ చికిత్సలు17, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 293 పశువులకు నట్టల నివారణ మందు, గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందును అందించడం జరిగినది అన్నారు. అదే విధముగా పెద్ద చెప్పలి గ్రామం, నందు పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినదని తెలిపారు. ఈ కార్యక్రమం నందు 17 లేగదూడలకు ఏలికపాముల మందులు తాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, పశు



వైద్యాధికారి డాక్టర్ ఎం. శివ జ్యోతి , వి ఏ ఎస్, రుక్సానా (ఐ ఎస్ ఏ), దుర్గాప్రసాద్, మౌనిక, కీర్తన, సుధాకర్, ,ఏ హెచ్ ఏ మరియు సుబ్బరాయుడు – గోపాల మిత్ర రైతులు పాల్గొనారు

# బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి చిత్రపటం బహూకరణ




వేంపల్లె, మేజర్‌న్యూస్: పులివెందుల టిడిపి ఇన్‌చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి మైనార్టీ నేతలు కలిసి ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. శనివారం వేంపల్లె మండల మైనార్టీ కార్యదర్శి సయ్యద్ పీరా సాహెబ్ తన అనుచరులతో కలిసి పులివెందుల టిడిపి ఇన్‌చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే వేంపల్లెలో ఉన్న మైనార్టీ సమస్యలను కూడ బిటెక్ దృష్టికి తీసుకెళ్లారు. వేంపల్లె గ్రామంలోని ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు మంజూరు చేయించాలని కోరారు. అనంతరం బిటెక్ ను శాలువాతో సత్కరించి బిటెక్ కు చెందిన చిత్ర పటాన్ని అందజేశారు. ముస్లిం మైనార్టీ నాయకుల అభిమానాన్ని తాను మరిచి పోనని కాబట్టి ప్రభుత్వం పథకాలను అర్హులైన ముస్లిం మైనార్టీలు అందరికి మంజూరు చేయించడం జరుగుతుందని చెప్పారు. వేంపల్లెలోని ముస్లిం మైనార్టీలు టీడీపీ పార్టీకి మద్దతు ఇచ్చే విధంగా పని చేయాలని కోరారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం

## ప్రతి భారతీయ యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరులోని ఎస్పీఎఫ్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం అని 1950 జనవరి 25వ తారీఖున జాతీయ ఎలక్షన్ కమిషన్ ఏర్పడిన సందర్భంగా ప్రతి ఏడాది జనవరి 25వ తారీఖున జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటామని 18 సంవత్సరాల నిండిన ప్రతి భారతీయ యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకొని స్వతంత్ర భారతదేశ మనకు ఇచ్చిన రాజ్యాంగ హక్కుగా భావించాలని ఓటు హక్కు విశిష్టత ప్రాముఖ్యత విధి విధానం ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఓటు హక్కు కీలకమని అలాగే ఓటు వేయడం పౌరుని యొక్క హక్కే కాకుండా బాధ్యత కూడా అని ఓటు హక్కుకు సమానమైనది ఏదీ లేదని నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే ధీమాయే జాతీయ ఓటర్ల దినోత్సవం అని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేశ్వర రెడ్డి



రాజుపాళెం,మేజర్‌న్యూస్: రాష్ట్ర కూటమిప్రభుత్వంప్రజల సౌకర్యార్థం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పెద్ద ఎత్తున ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు మంజూరు చేయడం జరిగిందని మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర రెడ్డి తెలిపారు శనివారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు మంజూరు అవుతాయన్నారు ఇప్పటికే రాజుపాళెం మండలంలో చాలా చోట్ల గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి అన్నారు ఉప్పలపాడు గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా ఆ గ్రామ టిడిపి నాయకులు మహేశ్వరరెడ్డికి ఘన స్వాగత పలికి శాలవతో సన్మానం చేశారు గ్రామదేవత పెద్దమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి పార్టీ బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస యాదవ్ మాజీ సర్పంచ్ ఈదుల మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, వెల్లాల దేవస్థానం మాజీ చైర్మన్ వెంకట రామిరెడ్డి, టిడిపి నాయకులు పెరుగు నాగరాజు, జొన్నవరపు నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, గోపీనాథ్ పెరుగు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంవిధాన్ అభియాన్ కార్యక్రమం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : సం విధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల మండలం ఎర్ర బల్లి హరిజన వాడ 130 పోలింగ్‌బూతు నందు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్ర మంలో బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ .డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని పలు సందర్భాలలో అవమానించడం జరిగింది. రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ గౌరవనీయులు పెద్దలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ ఆశయాలకు అనుకూలంగా దళితుల కోసం అనేక పథకాలు ప్రవేశపె ట్టారని బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు కొనియాడారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులను అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర బల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు .పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అన్నీ అమరావతికేనా..? - సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ఏపీజీబీ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి అనే అంశంపై "సంతకాల సేకరణ" ఉద్యమం ఈరోజు పాత బస్టాండ్ ఆవరణ, జమ్మలమడుగులో సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. దాదాపు 300 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిధిగా శ్రీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఎమ్మెల్సీ హాజరు అయ్యారు.ఏపీజీబీ లో మరో మూడు బ్యాంకుల విలీనమైన తర్వాత రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ముక్తకంఠంతో చెప్పారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ సాంప్రదాయం ప్రకారం చూసినా ఆర్థిక శాఖ మార్గదర్శకాలలో తొలి ప్రాధాన్యత ప్రకారం చూసినా ఏపీజీబీ రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించడమే సముచితమని అన్నారు. వ్యాపారం, టెక్నాలజీ, ఆర్బీఐ అనుమతించిన చెస్ట్ సౌకర్యం, సొంతభవనాలు, ప్రజాభవనాలు విలీనం అవుతున్న సప్తగిరి, చైతన్య గోదావరి, ఏపీ వికాస్ బ్యాంక్ కంటే మిన్నగా కడపలోని ఏపీజీబీకే ఉన్నాయని అన్నారు.రుణ పరపతి విధానం, చిన్నపరిశ్రమలకు అందించే తోడ్పాటు వృత్తిదారులకు, వ్యాపార వర్గాలకు అందించే తోడ్పాటు ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నపుడు రాయలసీమ లాంటి వెనకబడిన ప్రాంతాలో రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఉంటేనే ఆ ఒరవడి కొనసాగుతుందని అన్నారు. కాబట్టి ఈ ప్రాంతంలో ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తులని కూడా పరిగణలోకి తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వం విలీనం తర్వాత ఏర్పడబోయే రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని, అమరావతికి తరలించవద్దని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, విద్యార్థులు, ఎంతో ఉత్సాహంతో



పాల్గొనడమే కాకుండా భవిష్యత్తులో జరిగే అన్ని పోరాటాలకు తమ సంపూర్ణ మద్దత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. మహమ్మద్, పెన్షనర్ అసోసియేషన్ తరుపున కేవీ సుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శి,గురివిరెడ్డి, ఎల్ ఐ సి నాయకులు నరసింహం, వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు మల్లిరెడ్డి హనుమంతు రెడ్డి, హృషి కేశవరెడ్డి,ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ చైర్మన్ బీఎస్ గౌస్ లాజం, బిసి చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడిగించల చంద్రమౌళి, సిపిఎం పార్టీ సెక్రటరీ ఏసుదాసు, సిపిఐ పార్టీ సెక్రటరీ ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ కుమార్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సురేంద్ర ఇంకా ఉపాధ్యాయ సంఘం నాయకులు, జమ్మలమడుగు నియోజకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్లమ్మ తల్లి పంచమ వార్షికోత్సవ తిరునాల

కడప, మేజర్‌న్యూస్ : వీరపనాయిని పల్లి మండలం కీర్తి పల్లె గ్రామంలో ఈనెల 31వ తేదీన శుక్రవారం శ్రీశ్రీశ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల కన్నుల పండుగగా జరుగుతుందని దేవాలయ చైర్మన్ రామ్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామం నందు అతి పురాతనమైన శ్రీ నల్లనమ్మ తల్లి దేవాలయమును నూతనముగా నిర్మించి 31వ తేదీన ఉదయం 6 గంటలకు పంచమ వార్షికోత్సవం జరుగునని తెలిపారు 28వ తేదీన మంగళవారం 5 గంటలకు గణపతి పూజ జమ్మి చెట్టు పూజ నాగదేవత పుట్ట వద్ద పూజలు జరుగును అన్నారు 29వ తేదీన సాయంత్రం మూడు గంటలకు గ్రామ దేవతల పూజా కార్యక్రమం అనంతరం ఏడు గంటలకు కుంకుమార్చనలు జరుగుచున్నారు 30 తేదీన 6 గంటలకు గణపతి పూజ స్వస్తి వాచనము మండప ఆరాధన అమ్మవారికి విశేషాలు కుంకుమార్చనలు జరుగును అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నర్సింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి హాజరై బండలాగుడు పోటీలలో పాల్గొని పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగలరన్నారు. అలాగే ఈ తిరుణాల సందర్భంగా కీర్తి పల్లె గ్రామానికి సంబంధించిన అన్ని కులాల వారి ఆడబిడ్డలకు పసుపు కుంకుమ చీర జాకెట్ ఒడి బియ్యం సాంప్రదాయపద్ధంగా ఇవ్వబడునన్నారు కావున ఈ తిరుణాలకు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా మనీ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ అధ్యక్షునిగా షేక్ పాదిలి మస్తాన్ (మనీ) ను పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. పోరుమామిళ్ల లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని పూలమాల, శాలువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందన్నారు. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ స్థాయి మైనార్టీ సెల్ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు ఆదిత్య రెడ్డి లకు మనీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, జిల్లా అనుబంధం విభాగాల అధ్యక్షులు రాజీవ్ భాషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీ ఇసాక్, వార్డు మెంబర్లు, భాష, పాదిలి ఖాజావలి, గౌస్ ఆజం, ఖాసిమ్ వలి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు వేయడం పౌరుల హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా

### డిప్యూటీ తాసిల్దార్ అహల్య
### 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ




కమలాపురం మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఓటు హక్కే కీలకమని, ఓటు వేయడం పౌరుల హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా అని ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ అహల్య తెలిపారు శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కమలాపురం లోని తాసిల్దార్ కార్యాలయం నుంచి నగర పంచాయతీ వరకు వేల నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత దేశ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు , ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలిచే పౌరులందరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ దినో త్సవ ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ సమాజంలో "ఓటు హక్కుకు సమానమైనది ఏదీ లేదు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే థీమ్తో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పౌరులతో భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## నియోజవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా శంకర్ రెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షునిగా మన్యం శంకర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నా మీద నమ్మకం ఉంచి నియమించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి కి అలాగే నా నియమాకానికి సహక రించిన కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి కడప జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్ర నాథ్ రెడ్డికి నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన ఈ పార్టీ పదవితో అంకితభావంతో పార్టీ కోసం పనిచేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎల్లవేళలా కృషి చేస్తా అన్నారు. అదేవిధంగా నాకు పార్టీ పదవి రావడానికి సహకరించిన బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి జడ్పిటిసి రామ గోవిందరెడ్డి మండల నాయకులకు, అదే విధంగా నియోజకవర్గ నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలి

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

వేంపల్లి మేజర్ న్యూస్:ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటే వజ్రాయుధమని జనసేన పార్టీ పులివెందుల నియో జకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ తెలిపారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ ఆదర్శవం తమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం మన వంతు పాత్ర పోషించాలని పిలుపుని చ్చారు. ప్రజా స్వామ్యంలో మనకిచ్చిన బలమైన ఆయు ధం ఓటే నన్నారు. ఆ ఓటును మంచి నాయకులను పాలకులుగా నిలపెట్టే దుకు వినియోగిద్దామన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటును నమోదు చేసుకోవాలని దాసరి రవిశంకర్ తెలిపారు.



## 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు




**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో శనివారం ఘనంగా 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా రవాణా శాఖ అధికారి కే.ప్రసాద్ హాజరయ్యారు. మాసోత్సవాలను జాతీయ స్థాయిలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ బాలకృష్ణ, పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్, ఆర్&బి శాఖ నుండి ధనలక్ష్మి, రోడ్ సేఫ్టీ సభ్యులు డాక్టర్ పి.వి.ఎస్ లక్ష్మీ సుధాకర్ దంపతులు, లైన్స్ క్లబ్ సభ్యులు, ఆటో డ్రైవర్లు, కారు, లారీ డ్రైవర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## ఆగ్రో ఫారెస్ట్రీ పై ముగిసిన శిక్షణ కార్యక్రమం



**కలికిరి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో ట్రీస్ అవుట్ సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా (టిఓఎఫ్ఐ) మాస్టర్ ట్రైనర్లకు ఐదు రోజుల ఓరియెంటేషన్ మరియు శిక్షణ కార్యక్రమం 21 - 25 జనవరి 2025 వరకు జరిగినది . ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్యం అగ్రోఫారెస్ట్రీ పైన అవగాహన కల్పించడం మరియు అగ్రోఫారెస్ట్రీ పద్ధతులు మరియు ప్రయోజనాల పైన సమగ్ర జ్ఞానాన్ని అందించడం తో పాటు రైతుల పొలాలలో కలప జాతి చెట్ల పెంపకం ద్వారా దీర్ఘ కాలిక ఆదాయంతో పాటు పర్యావరణం కాపాడటం ప్రధాన లక్ష్యం. మొదటి దశ లో అయిదు రోజుల శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. డాకే. మంజుల (ప్రోగ్రాం కోఆర్డినేటర్ కేవీకే కలికిరి) డాక్టర్ శ్రీనివాసులు మరియు ట్రోఫీ స్టేట్ అసోసియేట్ సతీష్ మాస్టర్ ట్రైనర్ల కు సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఒక కీలక అడుగు అని ఈ అంశాలను రైతులకు చేరవేయవలసిన అవసరం ఉన్నదని తెలియచేసారు.

## గవర్నర్ ప్రత్యేక ఆహ్వానితులుగా డా. అబ్దుల్ ఖాదర్

**కలికిరి మేజర్ న్యూస్ :** విజయవాడలో జనవరి 26న జరగనున్న రిపబ్లిక్ డే వేడుకల



సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ 'రాజభవన్' ఎట్ హోమ్ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నుండి ప్రత్యేక ఆహనితులుగా ప్రముఖ రచయిత, ఎస్వీయం పాలక మండలి, రాష్ట్ర అధికార భాషా సంఘం మంజీ సభ్యులు డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్ అహ్వానింపబడ్డారు. స్థానిక తహసీల్దార్ మహేశ్వరీ బాయి ఆయనకు ఈ ఆహ్వానాన్ని అందజేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రతిభావంతుల విభాగం నుండి అబ్దుల్ ఖాదర్ కు ఈ గౌరవం దక్కింది. కవులు, కళాకారులు, భాషాభి మానులు వీరిని అభినందించారు.అలాగే 'స్టూడెంట్ టాపర్స్' విభాగం నుండి మొదటి స్థానం లో నిలచిన ఎస్. రియాజ్ అలి కుమార్తె తహోరా సమర్ కూడా ఈ కార్యక్రమానికి ఎన్నికయింది. స్నేహితులు, మదనపల్లి గర్ల్స్ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం తహర్గా సమార్ కు అభినందనలు తెలిపారు.

## మక్కా యాత్ర ఎంతో పవిత్రమైనది

**రామాపురం మేజర్ న్యూస్:** మక్కా యాత్ర ఎంతో పవిత్రమైన పుణ్య మైనదని కుమ్మరపల్లిటిడిపి నాయకులు కోటిరెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



వెంకటరమణ ప్రదీప్ కుమార్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి లు అన్నారు. శనివారం రామాపురం మండలం కుమ్మరపల్లి పంచాయితీ సూరక వాండ్లపల్లి కు చెందిన సయ్యద్ బాషా, అమీర్ ఖాన్ లు శనివారం ఎంతో పవిత్రమైన మక్కా యాత్రకు బయలుదేరు వెళుతున్న సందర్భంగా వారి ఇంటి దగ్గరకు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా వారు మక్కాకు వెళుతున్న వారికి అభినందనలు తెలిపి మక్కా యాత్ర విజయవంతంగా జరగాలని వారు కోరారు.

## సమాజ సేవకులు మర్రిపాటి రమేష్ కు అరుదైన గౌరవం

**- భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టరేట్ ప్రదానం**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : గడచిన 20 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేస్తూ తనదైన గుర్తింపు తెచ్చుకున్న అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం నీరుగట్టువారిపల్లెకు చెందిన పివికె ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ మర్రిపాటి రమేష్ కు అరుదైన గౌరవం




లభించింది.సామాజిక సేవా (సోషల్ సర్వీస్) విభాగంలో భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు శనివారం రోజున బెంగళూరు నందు డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందని, సమాజసేవే పరమావధిగా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

## వికలాంగురాలికి అండగా జనసేన

**-జనసేన కువైట్ సహకారంతో మూడు చక్రాల సైకిలు**

**-కృతజ్ఞతలు తెలిపిన లలిత కుమారి**

**పెనగలూరు, మేజర్ న్యూస్:** జనసేనపార్టీ. కువైట్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ. కువైట్ అధ్యక్షులు యర్రంశెట్టి.హరిబాబు రాయల్ మరియు జనసేనపార్టీ. కువైట్ ఉపాధ్యక్షులు గ్రందే ప్రసాద్ రాయల్,గంటా. రమేష్,బల్లేపల్లి. శ్రీనివాస్,దాసరి.పృధ్వి రాయల్ ఆర్థిక సహకారంతో ఒంగోలు మండలం కొప్పోలు గ్రామంలో నివసించే 90 శాతం వికలాంగురాలు అయిన లలిత కుమారి ని ఆదుకోవడం జరిగింది.ఈమెకు తండ్రి లేరు. వృద్ధాప్యం లో ఉన్న తల్లి




అనారోగ్యంతో ఉంది.లలిత కుమారి ఇంటర్ వరకు చదువుకుంది. పిల్లలకి ప్రైవేట్ ట్యూషన్‌లు చెప్పుకుని తన తల్లి మీద ఆధారపడకుండా జీవించాలి అని కోరుకుంది. కదలలేని స్థితిలో ఉన్న ఆ సోదరీ జీవనాధారం కోసం మూడు చక్రాల బ్యాటరీ సైకిల్ సహాయం కోరడం..ఆ సోదరికి జనసేనపార్టీ కువైట్ సభ్యులు స్పందించి సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లోకల్ గా సహకరించిన ప్రతిఒక్కరికీ జనసేనపార్టీ. కువైట్ టీం సభ్యులు అందరి తరుపున కృతజ్ఞతభినందనాలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వం లో అభాగ్యులకు ఆదుకోవడమే లక్ష్యం గా పని చేస్తున్నామని ,భవిష్యత్తు లో కూడా జనసేన తరపున ప్రజా సేవే లక్ష్యం గా పనిచేస్తాం అన్నారు.

## రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-తహసిల్దార్ మహేశ్వరిబాయి**




**కలికిరి మేజర్ న్యూస్ :** రైతుల సమస్యలు పరిష్కారమే ప్రధానంగా పని చేస్తున్నామని తాసిల్దార్ మహేశ్వరి బాయ్ తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవో భానుమూర్తి రావు, ఎంపీపీ నూర్జహాన్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భానుమూర్తి రావు, ఎంపీపీ నూర్జహాన్లు సమావేశాన్ని ప్రారంభించి ప్రభుత్వ పథకాల ద్వారా జరుగుతున్న పనులపై వివరాలను తెలియ చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మహేశ్వరి బాయ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రి సర్వే ద్వారా గ్రామంలో ఉన్న రైతుల భూములపై పొరపాట్లు జరిగాయని వాటిని సరిచేసి రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన కర్తవంగా రెవిన్యూ సిబ్బంది పనిచేస్తున్నామని తెలిపారు. వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ద్వారా వచ్చిన రైతు సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల లో కలికిరి మండలంలోని 14 పంచాయతీ గ్రామాల నుండి సుమారు 12 వందలు అర్జీలు వచ్చాయని ఆ అర్జీలను ఆన్లైన్ చేసిన తర్వాత 175 మంది రైతులకు వారి భూముల సమస్యను పరిష్కరించామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.







## ఓటే వజ్రాయుధం

**పీలేరు మేజర్ న్యూస్:**మీ చేతిలో ఉన్న ఓటు విష్ణు చేతిలో ఉన్న వజ్రాయుధం లాంటిది అని ఎన్నికల సమయంలో నీతి నిజాయితీ పరిపాలన అధ్యక్షత గల వ్యక్తిని ఎన్నుకోవడం మీ బాధ్యత అలాకాకుండా నోటుకు ఆశించి అన్వారులకు ఓటువేస్తే దేశ భవిష్యత్తుకే చేటు అని తాసిల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం లో భాగంగా పీలేరు తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. 25/1/1950 లో ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పడిందని ఈ కమిషన్ కు ప్రత్యేక అధికారాలు ఉంటాయని ఏ ఊరు చెప్పు చేతులలో ఉండదని నియోజకవర్గం స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటినుండి ముగిసే వరకు ఉంటాయని భీమేశ్వరరావు తెలిపారు. పీలేరు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ ఎస్ రమా మాట్లాడుతూ 1948లో సంపూర్ణ స్వాతంత్రం వచ్చిందని 1952 వరకు నాలుగు సంవత్సరాలు కాలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగ నిర్మాణం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని. 1952 నుండి ఓటు వేసే ప్రక్రియ ప్రారంభమైందని ప్రపంచ దేశాల్లో కెల్లా భారతదేశం స్వయం ప్రతిపత్తి కలిగి ఉందని రమ తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్లో అయిన నేటి దినపత్రిక సూర్య పీలేరు ఇంచార్జ్ ఇబ్రహీం సాహెబ్, పి లక్ష్మమ్మ, ఎస్ హామీదా, రిటైర్డ్ విఆర్ఓ జయరాం రెడ్డి, తీపి ముత్యాలును దుశ్యాలవులతో సన్మానించి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, మెయిన్ పాఠశాల హెడ్మాస్టర్ సురేందర్ రెడ్డి, సిఆర్పి మురళి డిప్యూటీ తాసిల్దార్ లు సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప రెడ్డి, చంద్రశేఖర్, మండల రిసోర్స్ అధికారి, ప్రముఖ రచయిత కవి జలకనూరి మురళీధర్ రాజు, మండల గణాంక అధికారి రామ్మోహన్, మండల సర్వేయర్ కిరణ్మయి, సర్వేయర్లు చంద్రారెడ్డి, ప్రబంధ, అల్పియాటిడిపి నాయకుడు అమర్నాథ్ రెడ్డి, మేళ్లచెరువు విఆర్ఓ కదిరెప్ప, దొడ్డిపల్లి విఆర్వో ఎల్లప్ప, పీలేరు వీఆర్వో కళ్యాణి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### కలికిరిలో...

**కలికిరి మేజర్ న్యూస్ :**ఎస్. డబ్ల్యూ. ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కలికిరి యందు వోటర్స్ డేని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్‌లో జనవరి 25వ తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దేశంలో ఎన్నికల కమిషన్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా నేషనల్ ఓటర్స్ డేను నిర్వహిస్తున్నారు. భారత ఎన్నికల సంఘం 1950లోనే ఏర్పడింది. కానీ 2011 నుంచే ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం దేశంలో ఎలక్షన్ కమిషన్ ఉండాలి. ఎన్నికల సంఘంలోని సభ్యులను భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఈ సంవత్సరం 11వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అధికారులు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. యువత రాజకీయ కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యేలా చూడాలనేది నేషనల్ ఓటర్స్ డే లక్ష్యం. ఇందుకు ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి, వారిపేరుతో ఓటు నమోదు చేయాలి. జనవరి 25న కొత్త ఓటర్లకు ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డును అందజేస్తారు.

ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు మెంబెర్స్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

### రామాపురంలో...

**రామాపురం మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శనివారం తహసిల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం చేపడుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి ఓటర్స్ హెల్ప్ లైన్ యాప్ ను అమల్లోకి తీసుకువచ్చింది అన్నారు.ఓటు శాతం పెంచేందుకు వికలాంగులు మహిళలకు యువకులు మహిళలకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది అన్నారు. ఓటు నమోదు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు జనవరి. ఏప్రిల్. జూలై. అక్టోబర్. నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

